తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల కామారెడ్డి

పెద్దపల్లి | జగిత్యాల

www.janamsakshi.org

మంగళవారం,07.05.2024 పేజీలు : 08

Follow :


## జననీరాజనం



బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ రోడ్ షో ఆర్మూర్ ప్రాంత ప్రజలు జనం నీరాజనం పట్టారు.నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గం లో త్రిముఖ పోటీ నెలకొన్న నేపథ్యంలో కెసిఆర్ పర్యటన ఓటర్లను ఆకర్షించేందుకు నిజామాబాద్ జిల్లాలో పర్యటించారు.జగిత్యాల మీదుగా నిజామాబాద్ కార్నర్ మీటింగ్ కు వెళ్తున్న వేళ ఆర్మూర్ పట్టణంలోని పెర్కిట్ చౌరస్తా వద్ద కెసిఆర్ బస్సు యాత్రకు మహిళలు పెద్ద ఎత్తున మంగళ హారతులు పట్టారు.కేసీఆర్ వెంట నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్,మాజీ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవన్ రెడ్డి,బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి బస్సు ప్రచార రథంలో ఉన్నారు.

– ఆర్మూర్(జనంసాక్షి)

## గురువు ఆశీస్సులు పొందిన కేసీఆర్



**చిన్ననాటి ఆచార్యులు రమణయ్యను కలిసిన గులాబీ బాస్**

జగిత్యాల బస్సు యాత్రలో భాగంగా సందర్భంగా కేసీఆర్, స్థానికంగా నివాసం ఉంటున్న తన చిన్న నాటి గురువు ప్రముఖ కవి జైశెట్టి రమణయ్య వద్దకు వెళ్లి పరామర్శించి , ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు. తాను ఇంటర్మీడియట్ చదువుతున్న రోజుల్లో సిద్దిపేట జూనియర్ కాలేజీలో హిస్టరీ లెక్చరర్ గా తనకు చరిత్ర పాఠాలు నేర్పిన నాటి జ్ఞాపకాలను కేసీఆర్ నెమరు వేసుకున్నారు.తన ప్రియ శిష్యుణ్ణి చూసిన గురువు ఎంతగానో సంబురపడ్డారు.తెలంగాణ ప్రజల పట్ల ఆనాటి నుంచి కేసీఆర్ కున్న శ్రద్ధను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. సిద్దిపేట జిల్లా కావాలని 30 ఏండ్ల కిందనే కేసీఆర్ నాటి కేంద్ర మంత్రికి వినతిని అందించిన విషయాన్ని గురువు రమణయ్య గుర్తు చేశారు. ప్రజలను చైతన్యం చేసి ఉద్యమానికి నాయకత్వం వహించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత నీదేనని తన శిష్యుడు కేసీఆర్ ను కొనియాడారు.అనంతరం గురువు వద్ద వీడ్కోలు తీసుకుని తన పదమూడో రోజు బస్సు యాత్రను కొనసాగించేందుకు కేసీఆర్ ముందుకు కదిలారు.

– ఇబ్రహీంపట్నం(జనంసాక్షి)

# పకడ్బందీగా ప్రచార ఖర్చు వివరాలు

**-పెద్దపల్లి ఎన్నికల వ్యయ పరిశీలకులు సమీర్ నైరంతర్యా**

**- ఎన్నికల ఖర్చుల నమోదు అంశంపై అభ్యర్థులతో సమావేశం నిర్వహించిన పెద్దపల్లి ఎన్నికల వ్యయ పరిశీలకులు**

**పెద్దపల్లి,మే 06(జనంసాక్షి) :** ఎన్నికల ప్రచారం నిమిత్తం వినియోగించే ప్రతి ఖర్చు వివరాలను అభ్యర్థులు తమకు అందించిన రిజిస్టర్లలో పకడ్బందీగా నమోదు చేయాలని పెద్దపల్లి ఎన్నికల వ్యయ పరిశీలకులు సమీర్ నైరంతర్యా అన్నారు.సోమవారం పెద్దపల్లి ఎన్నికల వ్యయ పరిశీలకులు సమీర్ నైరంతర్యా సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఎన్నికల ఖర్చుల నమోదు అంశంపై అభ్యర్థులతో రెండవ దశ సమావేశం నిర్వహించారు.పెద్దపల్లి ఎన్నికల వ్యయ పరిశీలకులు సమీర్ నైరంతర్యా మాట్లాడుతూ, ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం ఎన్నికల ప్రచార నిమిత్తం వినియోగించే ప్రతి ఖర్చు వివరాలను అభ్యర్థులు తమకు అందించిన రిజిస్టర్లలో నమోదు చేయాలని అన్నారు.ఎన్నికల ప్రచార సమయంలో 3 సార్లు అభ్యర్థులతో ఎన్నికల ఖర్చులపై రివ్యూ నిర్వహించడం జరుగుతుందని , తదుపరి సమావేశం మే 11 నాడు



నిర్వహిస్తామని అన్నారు.ఎన్నికల ఖర్చుల వివరాల పరిశీలన కార్యక్రమానికి పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో పోటీలో ఉన్న 42 మంది అభ్యర్థులలో నేడు 36 మంది అభ్యర్థులు/ ఏజెంట్లు హాజరయ్యారని, సమావేశానికి హాజరు కాని అభ్యర్థులకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని, తదుపరి సమావేశానికి తప్పనిసరిగా అభ్యర్థులు లేదా ఏజెంట్లు హాజరు కావాలని, ఎన్నికల ఖర్చుల వివరాలను ఎప్పటికప్పుడు సమర్పించాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి శ్రీమాల, అసిస్టెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**కోటి 78 లక్షలకు పైగా నగదు జప్తు, కోటి 67 లక్షలకు పైగా విడుదల**

పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో నిర్వహించిన తనిఖీలలో ఇప్పటి వరకు కోటి 78 లక్షల 97 వేల 132 రూపాయలను జప్తు చేసి, సరైన ఆధారాలు పరిశీలించి గ్రీవెన్స్ కమిటీ ఒక కోటి 67 లక్షల 37 వేల 32 రూపాయలను విడుదల చేసినట్లు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోలి 31 లక్షల 44 వేల 790 రూపాయలు జప్తు చేయగా, ఆధారాలను పరిశీలించి 24 లక్షల 20 వేల 190 రూపాయలు, మంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోలి 11 లక్షల 17 వేల 330 రూపాయలు జప్తు చేయగా ఆధారాలను పరిశీలించి 6 లక్షల 81 వేల 830 రూపాయలు విడుదల చేశామని అన్నారు పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 17 లక్షల 85 వేల 500, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో32 లక్షల 98 వేల 210 రూపాయలు, చెన్నూరు అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోలి 12 లక్షల 96 వేల 750 రూపాయలు, బెల్లంపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోలి

మిగతా 2లో..

## సరైన పత్రాలు లేని నగదు స్వాధీనం

కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి) :పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కోడ్ వెలువడినందున అక్రమ డబ్బు , మద్యం సరఫరా అరికట్టేందుకు కరీంనగర్ లోని పలుచోట్ల నిర్వహించిన వాహన తనిఖీల్లో సరైన ఆధారాలులేని 5,32,000 రూపాయలను పట్టుకుని స్వాధీన పరుచుకున్నామని కరీంనగర్ త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ జాన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్ త్రీ టౌన్ పరిధిలోని గల సుభాష్ నగర్ వద్ద నిర్వహించిన తనిఖీల్లో కరీంనగర్ తీగలగుట్టపల్లికి చెందిన వోడ్నాల రవీందర్ (54) నుండి రూ. 3,32,000 స్వాధీన పరుచుకోగా, కరీంనగర్ త్రీ టౌన్ పరిధిలోని వావిలాలపల్లి ట్రినిటీ గర్ల్స్ జూనియర్ కళాశాల వద్ద నిర్వహించిన వాహన తనిఖీల్లో కరీంనగర్ గౌతమి నగర్ కు చెందిన పింగిలి విష్ణువర్ధన్ రెడ్డి (31) నుండి 2,00,000 రూపాయలు పట్టుబడగా మొత్తం డబ్బును స్వాధీన పరుచుకుని తదుపరి ప్రక్రియకు సంబంధిత అధికారుల వద్దకు తరలించామని త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ జాన్ రెడ్డి తెలిపారు.

## మోదీ సభకు ముమ్మర ఏర్పాట్లు




పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో వేములవాడలో బహిరంగ సభకు సర్వం సిద్ధం చేస్తున్నారు.ప్రధాని పర్యటన క్రమం లో జన సమీకరణపై స్థానిక నాయకులతో రాష్ట్ర నాయకులు దృష్టి సారించారు. ఇప్పటికే రాష్ట్ర నాయకులు బహిరంగ సభాస్థలి వద్ద పూజలు నిర్వహించారు. ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా సభాస్థలి వద్ద వేములవాడలో పోలీసులు పటిష్ట బందోబస్తు చర్యలు తీసుకుంటున్నారు.దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారిని ముందుగా ప్రధానమంత్రి దర్శించుకోనున్నారు. రాజన్నను దర్శించుకున్న మొదటి ప్రధానమంత్రిగా మోడీ నిలవనున్నారు రాజన్న ఆలయంతో పాటు, ప్రసిద్ధ పుణ్యక్షేత్రలైన కొండగట్టు, ధర్మపురి ఆలయాలను ఆధ్యాత్మిక కారిడార్ గా తీర్చిదిద్దేందుకు హామీ ఇవ్వనున్నట్లు స్థానిక నాయకత్వం చర్చించుకుంటుంది. ఎన్నికలఅనంతరం ఆలయాల అభివృద్ధిపై కేంద్ర ప్రభుత్వ నిధులతో ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నట్లు తెలుస్తోంది.

– రాజన్నసిరిసిల్ల జిల్లా ప్రతినిధి

# వెలిచాలను గెలిపించండి

**ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మేడిపల్లి సత్యం**

**చొప్పదండి ,మే 6(జనంసాక్షి ):** కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడిగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్రావును అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని చొప్పదండి శాసనసభ్యుడు మేడిపల్లి సత్యం పిలుపునిచ్చారు. చొప్పదండి మండలంలోని రుక్మాపూర్, కొలిమికుంట, గుమ్లాపూర్, చిట్యాలపల్లి, మంగళపల్లి, దేశాయిపేట, కుర్మపల్లె, రేవెల్లి, రాగంపేట, ఆర్నకొండ గ్రామాల్లో కరీంనగర్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుకి మద్దతుగా కాంగ్రెస్ శ్రేణులతో కలసి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసిన 100 రోజుల్లోపే ఇచ్చిన హామీలన్నీ పూర్తి చేసేలా చర్యలు చేపట్టామన్నారు. ఆగష్టు 15వ తేది లోపు రైతులకు 2



లక్షల రూపాయల ఋణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కాబోతున్నారని డబల్ ఇంజన్ సర్కార్ వల్ల మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకునే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు గతంలో ఎమ్మెల్యేగా , ఎమ్మెల్సీగా సేవలందించి ప్రజా సేవే లక్ష్యంగా పనిచేసిన

మిగతా 2లో..



## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించు కోవాలి:ఏసీపీ జి. కృష్ణ

**ఓటు వేసిన పెద్దపల్లి సబ్ డివిజన్ పోలీసు అధికారులు**

పెద్దపల్లి,మే 06(జనంసాక్షి) : రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జిల్లా పెద్దపల్లి సబ్ డివిజన్ పోలీసు అధికారులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. పెద్దపల్లి (ఆర్ డి ఓ)కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు ను పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, పెద్దపల్లి సీఐ కృష్ణ, సుల్తానాబాద్ సీఐ సుబ్బా రెడ్డి, ఎస్ఐ లు జే లక్ష్మణ్ రావు, బి మల్లేష్, ఓంకార్ యాదవ్, శ్రీధర్, సత్యనారాయణ లు వినియోగించుకున్నారు. ఈ సందర్భం గా ఏసీపీ కృష్ణ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో విధులు నిర్వర్తించే పోలీసు సిబ్బంది ప్రతి తమ బాధ్యతగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు.

## కాంగ్రెస్ బిజెపి నాయకులు మాటలు నమ్మొద్దు

**మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**



**పెద్దపల్లి,మే 06(జనంసాక్షి) :** మోస పూరిత మాటలు చెప్పి ప్రజలను మోసం చేసి గద్దె నెక్కిన కాంగ్రెస్ పార్టీ కి పార్లమెంటు ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తగిన బుద్ధి చెప్పాలని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. పెద్దపల్లి మండలం సబ్బితం, రాఘవపూర్,దేవునిపల్లి అందుగులపల్లి గ్రామాలలో కొప్పుల ఈశ్వర్ గెలుపు కోసం ఎన్నికల ప్రచారం నిర్వహించిన దాసరి గ్రామాల్లోని ఉపాధి హామీ పథకం పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి కొప్పుల ఈశ్వర్ గారి ని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ బండారి స్రవంతి – శ్రీనివాస్,మండల పార్టీ అధ్యక్షులు మార్కు లక్ష్మణ్, బి ఆర్ ఎస్ వి జిల్లా కో ఆర్డినేటర్ కొయ్యడ సతీష్,వైస్ ఎంపీపీ ముత్యాల రాజయ్య, సలెంద్ర రాములు, ధర్మపురి, ఎంపిటీసీ లక్ష్మణ్ , మాజీ సర్పంచ్ లు చుంచు సదయ్య, రామస్వామి, కిషన్,గ్రామ శాఖ అధ్యక్షులు మహేందర్, అంతగిరి కొమురయ్య, నర్సింగం, దామ సదయ్య ,నాయకులు తాడిశెట్టి శ్రీకాంత్, దూడపాక శంకర్, ఎండి. రహీం, గుర్రాల సురేష్,పులిపాక బాండ్, చంద్రమోగిలి , సందీప్, బన్నీ, హరిశంకర్,వొడ్నాల శంకర్, డొంకెన రమేష్, బొడ్డు చంద్రయ్య, సతీష్, జగదీశ్, జనగామ సదయ్య,గుండ సధాకర్, రాజేశం, కొయ్యడా అంజి బాబు, పుల్లూరి రాజేష్, మల్లయ్య, మణిదీప్, తిరుపతి ,బొడ్డుపెల్లి తిరుపతి, నర్సయ్య, బొడ్డుపెల్లి రాజేశం, నారాయణ ,బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

## వెలిచాలను గెలిపించండి

జగపతిరావు తనయుడిగా, చొప్పదండి నియోజకవర్గానికి చెందిన వ్యక్తిగా ఇక్కడినుండి అత్యధిక మెజారిటీ ఇవ్వాల్సిన బాధ్యత మన అందరిపైనా ఉందన్నారు. రాబోవు రోజుల్లో గ్రామాల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవడంతో పాటు చొప్పదండి మండలాన్ని నియోజకవర్గంలోనే మొదటి స్థానంలో ఉంచుతానని హామీ ఇచ్చారు. అనంతరం మండలంలోని రుక్మాపూర్ గ్రామానికి చెందిన కొత్తూరి ఆగమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ శ్రేణులతో పాటు మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థికి తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం మద్దతు



**వేములవాడ మే 6 (జనంసాక్షి):**కరీంనగర్ పార్లమెంట్ బి అర్ ఎస్ పార్టీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ కి తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం సంపూర్ణ మద్దతు తెలిపారు, వేములవాడ నియోజకవర్గం లో 7 మండలాల తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుల తో, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బత్తుల మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లం లింగమూర్తి మాట్లాడుతూ గత 10 సంవత్సరాల బి అర్ ఎస్ పాలనలో బీసీలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, బీసీ ల ఆత్మగౌరవాన్ని నిలిపినది కెసిఅర్ ప్రభుత్వం, బి అర్ ఎస్ పార్టీ. బీసీ బందు, హాస్టల్ విద్యార్థులకు సన్నబియ్యం, 20% మేస్ చార్జీలు పెంపు, విదేశీ చదువులకు ప్రోత్సాహకాలు, గురుకులాలు, తో పాటు సబ్బండ బిసి కులాలను, కుల సంఘాలను, ప్రోత్సహించిన బి అర్ ఎస్ పార్టీకి మా సంపూర్ణ మద్దతు అన్నారు. కరీంనగర్ పార్లమెంట్ బి అర్ ఎస్ పార్టీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ , కరీంనగర్ అభివృద్ధి ప్రదాత, స్మార్ట్ సిటీ తేవడం, మెడికల్ కళాశాల, జాతీయ రహదారులు తీసుకురావడం, ఇక్కడ ప్రజలకు రైలు సదుపాయం కల్పించడంతో పాటు, రాష్ట్రంలోని అనేక ప్రాజెక్టులకు అనుమతులు కేంద్ర ప్రభుత్వంతో కొట్లాడి, పార్లమెంట్లో మాట్లాడి, తీసుకురావడంలో విశేష కృషి చేసినా, విద్యావంతుడు, విశేష అనుభవం కలిగిన వారు, సమస్యలను అర్థం చేసుకొని వాటి పరిష్కారానికి కొట్లాడిన వ్యక్తి వినోద్ కుమార్ కి తెలంగాణ బిసి సంక్షేమ సంఘం సంపూర్ణ మద్దతు తెలుపుతూ కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో బి అర్ ఎస్ పార్టీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ ని భారీ మెజార్టీతో గెలిపించుకొవలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ పెంట అజయ్ పటేల్, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ కాల్వ మధుబాబు, గడ్డి మల్లేష్ యాదవ్, లింగం రాజేష్, ఉరిడి బాపిరెడ్డి, జి .శ్రీధర్, జి శ్రీకాంత్, పార్వతి మహేష్, సాయి కృష్ణ, దేవయ్య, గవాస్కర్, రాజు, రమేష్, పరశురాములు, నాగరాజ్ పాల్గొన్నారు.



## మాదిగల మద్దతు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డికే

**ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి బండపల్లి రాజన్న మాదిగ**

బోధన్, మే 6 ( జనంసాక్షి ) : ఎస్సీ రిజర్వేషన్ల అమలు విషయంలో మోసం చేయడంతో పాటు రానున్న రోజుల్లో రిజర్వేషన్లు తొలగించే విధంగా వ్యవహరిస్తున్న బిజెపి పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగలు గట్టి గుణపాఠం చెప్పాలని, మాదిగల మద్దతు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డికేనని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి బండపల్లి రాజన్న మాదిగ స్పష్టం చేశారు. సోమవారం బోధన్ పట్టణ కేంద్రంలో గల రైస్ మిల్లర్స్ యజమానుల సంఘం భవనంలో ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి బండపల్లి రాజన్న మాదిగ ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా కోఆర్డినేటర్ డల్లా సురేష్ మహాజన్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి బండపల్లి రాజన్న మాదిగ మాట్లాడుతూ, దేశంలో గత పది సంవత్సరాలుగా బిజెపి అధికారంలో ఉండి 2014 ఎన్నికలలో అధికారంలోకి వస్తే 100 రోజుల్లోనే ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చేసి పెడతామని హామీ ఇచ్చిన బిజెపి పార్టీ 10 సంవత్సరాలు గడిచిన కూడా ఎస్సీ వర్గీకరణ పట్ల నిర్లక్ష్యంగా వహించి మాదిగలను మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి మూకుమ్మడిగా ఓట్లు వేసి నిజామాబాద్ జిల్లా పార్లమెంట్ అభ్యర్థి అయినటువంటి టీ జీవన్ రెడ్డి కి ఓటు వేసి గెలిపించాలని ఎస్సీ వర్గీకరణ కాంగ్రెస్ పార్టీతో సాధ్యమని ఇప్పటికే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఒకటికి పదిసార్లు ఎస్సీ వర్గీకరణకు బహిరంగంగా మద్దతు పలికారని గుర్తు చేశారు. ఎస్సి వర్గీకరణకు కట్టుబడి కాంగ్రెస్ పార్టీ ఉషా మెహర కమిషన్ ద్వారా నివేదిక కూడా పార్లమెంటు సమర్పించడం జరిగింది కాబట్టి కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పార్లమెంట్లో బిల్లు పెడతారని మాదిగలు పూర్తిగా విశ్వాసం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి అయినటువంటి టీ జీవన్ రెడ్డిని గెలిపించుకుంటామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. నిజామాబాద్ జిల్లా కోఆర్డినేటర్ డల్లా సురేష్ మహాజన్, బోధన్ నియోజకవర్గ నాయకులు పానుగంటి సాయిలు మాదిగ, కన్యాకర్ గంగాధర్ మాదిగ, సాయిలు మాదిగ, కోమటి శ్రీనివాస్ మాదిగ, ఎర్రోళ్ల పోసేటి మాదిగ, పిల్లనిగోయిల నడిపి సాయిలు మాదిగ, పి వెంకటరమణ మాదిగ, మాదిగ సంజయ్ పాల్గొన్నారు.

## జీవన్‌రెడ్డినే గెలిపించాలి

ఇబ్రహీంపట్నం , మే 8,(జనం సాక్షి)

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు జె ఎన్ వెంకట్ , సునీత ఇబ్రహీంపట్నం మండలంలో ఎర్దండి గ్రామంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలిలా వద్దకు వెళ్లి చేతి గుర్తుకు ఓటు వేసి జీవన్ రెడ్డి అత్యధిక మేజార్టితో గెలిపించాలని కోరారు . అనంతరం కూలీలాకు మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు గూడ శ్రీకాంత్, మాజీ సర్పంచ్ నర్సవ్వ, మాజి ఎంపిటిసి అశోక్,గ్రామ శాఖ అధ్యక్షులు ముద్దం బాలయ్య, వేల్మల శ్రీనివాస్ రావు,రాగుల గణేష్ ,శంకర్ రెడ్డి,బుష రాజేష్,కాస సంజీవ్ ,రాజ్ కూమర్,పల్లె రమేష్,కూన రాకేష్,దూది గంగాధర్,మద్దుల గంగారెడ్డి,గుజ్జుల శ్రీనివాస్, కుట రాజేంథర్ మరియు గ్రామల కాంగ్రెస్ ముఖ్యనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## బిజెపి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ...

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మే 6 (జనంసాక్షి).** పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా రేపు దేశ ప్రధాని మోదీ వేములవాడలో ప్రచారానికి వస్తున్న సందర్భంగా సోమవారము భాజపా పట్టణ అధ్యక్షుడు,కౌన్సిలర్ రేగుల సంతోష్ బాబు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. తిప్పాపురం నుండి ప్రారంభమైన బైక్ ర్యాలీ వేములవాడ పట్టణంలోని పురవీధుల్లో నిర్వహించారు. సుమారుగా 500 పైగా బైకులు ఈ ర్యాలీలో పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో నామల శేఖర్, రేగుల రాజ్ కుమార్, గోడిసెల శ్రీనివాస్ గౌడ్ లతో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.





## ఆనందోత్సవాలతో ఈశ్వరమ్మడే

**పెద్దపల్లి(జనంసాక్షి):** శీసత్యసాయి సేవా సమితి, ఆధ్వర్యంలో శ్రీసత్యసాయి బాబా మందిరములో ఈశ్వరమ్మ డే పురస్కరించుకుని గత వారం రోజులనుండి సమ్మర్ క్యాంపు. నిర్వహించి బాల బాలికలకు నిత్య ప్రార్ధనా. శ్లోకాలు, భగవద్గీత శ్లోకాలు,రామాయణం, హనుమాన్ చాలీశా, భజనలు, పాటలు,ఆర్ట్ %ం%క్రాఫ్ట్. నేర్పించారు. వేద పండితులు మల్లోజల ప్రవీణ్ శర్మ గారి చే బాలబాలికల తో వారి తల్లులకు 30మందికి మాతృ పాద పూజలు నిర్వహించి భారతీయ సంస్కృతి తెలియజేశారు. పిల్లలకు, వారి మాతృమూర్తులకు ఆధ్యాత్మిక ఆటలు ఆడించి బహుమతులు అందజేశారు. జిల్లా బాలవికాస్ కో ఆర్డినేటర్ బి జ్యోతి, గురువులు మానస, భారతి,స్వప్న,నీరజ, జ్యోతి, జిల్లా సేవాదళ్ కోఆర్డినేటర్ వై. హన్మంతరావు,. తోడువునూరి వెంకటేశం, కుమారస్వామి,భాషపాల్గొన్నారు.

## గడ్డం వంశీకృష్ణను గెలిపించాలి

**– ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**



పెద్దపల్లి,మే 06(జనంసాక్షి) : కాల్వశ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లి, కూనారం గ్రామాలల్లో మరియు ఓదెల మండలంలోని కొలనూరు, గోపరపల్లి గ్రామాలల్లో మరియు సుల్తానాబాద్ మండలం, అల్లీపూర్ గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మహాత్మా గాంధీ ఉపాధి హామీ కూలీలను కలిసి కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ని భారీ మెజారిటీతో గెలిపించాలని తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ ప్రవేశపెట్టిన 5 న్యాయ గ్యారంటీలను వివరించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామనితెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి పేద మహిళ బ్యాంకు ఖాతాలో లక్ష రూపాయలు వేస్తాం. ఉపాధి హామీ పథకాన్ని దేశంలో ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని ప్రధాని నరేంద్ర మోడీ 10 సంవత్సరాలుగా ఉపాధి హామీ పథకం కింద నిధులు తగ్గించడం తప్ప కనీసం పని దినాలు కూడా పెంచలేదనీ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ దేశంలో అధికారంలోకి రాగానే వంద రోజులు ఉన్న ఉపాధి కూలీ పని దినాలను 200 రోజులు చేస్తాం మరియు రోజువారి కూలీ 400కు పెంచుతాం అంటూ ఈ నేల 13వ తేదిన జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ఉపాధి హామీ కూలీలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా ప్రచార ఖర్చు వివరాలు

55 లక్షల 88 వేల 222 , మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోలి 16 లక్షల 66 వేల 330 రూపాయలు సీజ్ చేయగా, ఆధారాలను పరిశీలించిన గ్రీవెన్స్ కమిటీ పూర్తి స్థాయిలో నగదును విడుదల చేయడం జరిగిందని అన్నారు. సరైన ఆధారాలు సమర్పించని కారణంగా 11 లక్షల 60 వేల ఒక వంద రూపాయలు విడుదల చేయలేదని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ ఆ ప్రకటనలో తెలిపారు.

## ఎంపీగా గడ్డం వంశీకృష్ణని గెలిపిస్తే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు



**యైటింక్లయిన్ కాలని మే 06 (జనంసాక్షి)** : పెద్దపల్లి ఎంపీగా గడ్డం వంశీకృష్ణ గెలిపిస్తే నియోజక వర్గంలో పరిశ్రమలను నెలకొల్పి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని పట్టణ కాంగ్రెస్ నాయకులు తెలిపారు. పారిశ్రామిక ప్రాంతంలో సోమవారం 17, 18,19వ డివిజన్లలో , రామగిరి మండలం వెంకట్రావుపల్లి గ్రామంలో పెద్దపల్లి పార్ల మెంటు ఇంచార్జీ ఐటీశాఖామంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు నాయకత్వంలో రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు గడపగడపకు తిరుగుతూ పెద్దపల్లి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గారి చేతి గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని డివిజన్ ప్రజలను కోరడం జరిగింది,17,18,19వ డివిజన్ల అధ్యక్షులు కిషన్ నాయక్. మార్క రాజు, మలా రెడ్డి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పట్టణ అధ్యక్షులు హాజరై జీ. రాజేష్ మాట్లాడారు. ఇటివల జరిగిన అసెంబ్లీ ఎన్నికలు రాజ్ ఠాకూర్ని భారీ మెజార్టీతో గెలిపించుకుంటే ఎలాగైతే ఈ ప్రాంత అభివృద్ధి కొరకై అహర్నిశలు కష్టపడుతున్నాడో అలాగే పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి యువ పారిశ్రామికవేత్త అయినా గడ్డం వంశీకృష్ణని గెలిపించుకుంటే మన నియోజకవర్గంలో పరిశ్రమలతో పాటు అనేకమంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాడని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ సాగంటి శంకర్, దేవనపల్లి చక్రపాణి, రాములు, రాజు గౌడ్, రాజేశం, మోతుకు అవినాశ్, మారెల్లి వికాస్ రెడ్డి, బండారి సునీత, రజిత, వెంకట్రావుపల్లిలో శనిగరం తిరుపతి, మషుక్రబ్బానీ, చాట్ల సదానందం తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు అమృత కలశాల పంపిణీ



**యైటింక్లయిన్ కాలని మే 06 (జనంసాక్షి)** : సదాశయ ఫౌండేషన్, సాయి భక్తులు నిరుపేద కుటుంబాలకు అమృత కలశాలు పంపిణీ చేశారు. 8వ ఇంక్లైన్ కాలనీ, కేకే నగర్, సంతోష్నగర్, కమాన్ పూర్లలోని అతి నిరుపేద కుటుంబాలకు బియ్యంతోపాటు 18 నిత్యవసర వస్తువులు 15 కుటుంబాలకు అందించడం జరిగిందని సదాశియ ఫౌండేషన్ గౌరవ సలహాదారు నూక రమేష్ తెలిపారు. ఈ అమృత కలశాల పంపిణీ ప్రతినెల మొదటి ఆదివారం రోజున పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సానా రామకృష్ణారెడ్డి, తమ్మిశెట్టి చంద్రప్రకాష్, మోహన్, బీ. దేవరెడ్డి, కే. రాజమహేందర్ రెడ్డి, లింగమూర్తి, సాయి, చారి, శంకరయ్య, సీతారాం, లక్మి నారాయణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నిరుపేదలకు అండ సిరిసిల్ల కాంసెన్సీ వర్కింగ్ ప్రెసిడెంట్ మిడిదొడ్డి భానుకుమార్





**ముస్తాబాద్ మే 6 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండల కేంద్రంలోని సిరిసిల్ల కాంసెన్సీ వర్కింగ్ ప్రెసిడెంట్ బాను మార్, గడపగడపకు తిరుగుతూ చేతు గుర్తుకు ఓటేయాలంటూ ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ, గత పది యేండ్ల కాలంలో బిఆర్ఎస్ దోపిడికి వెన్ను తన్నుగా ఉన్న బిజెపినీ 100 మీటర్ల గొయ్యి తీసి బొంద పెట్టాలి అన్నారు, తెలంగాణ పుట్టుకనే అవమానిస్తూ విభజన చట్టంలో ఉన్న హామీలు గత పదివేలలో ఏ ఒక్కటి నెరవేర్చకుండా కాలయాపన చేసిన బిజెపికి ఈసారి బుద్ధి చెప్పాలి అన్నారు, బిజెపితో కుమ్మ క్కై ఎలాగైనా బిజెపిని గెలిపించాలని బీఆర్ఎస్ అభ్యర్థి ప్రచారమే చేయకుండా ఇంట్లో అంటు న్నాడు అన్నారు విద్యావంతుడు కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థి వెలిచాల రాజేందర్రావు అభి వృద్ధి కోసం తన సొంత మేనిఫెస్టోను రూపొందించినరు విద్యార్థులకు ప్రజలకు మంచి చేస్తా అంటున్న మన వెలిచాల రాజేందర్ రావు గారిని గెలిపించాలని అన్నారు ,ఎక్కడికి వెళ్లినా ప్రజలు ముక్తకంఠంతో కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ఉన్నారు కరీంనగర్ పార్లమెంట్లో కాంగ్రెస్ జెండా ఎగరడం తధ్యం అని మిడిదోడ్డీ భాను పేర్కొన్నాడు, ఈ కార్యక్రమంలో బీసీ సెల్ ప్రశాంత్ విజయ్ మధు నర్సయ్య మండల కాంగ్రెస్ నాయకులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వీణవంక పర్యటనలో ఓర్వలేక అసత్య అబద్ధాల ప్రచారాలు మాత్రమే మాట్లాడిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్




**వీణవంక మే 6 (జనం సాక్షి)** వీణవంక మండలంలోని చల్లూరు గ్రామం లో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదివారం నాడు వీణవంక మండల కేంద్ర పర్యటనలో ఓర్వలేక పూర్తిగా అసత్యాలు అబద్ధపు ప్రచారాలు మాత్రమే మాట్లాడినారు. ఈ హుజురాబాద్ నియోజకవర్గంలో ఎక్కడ పంట భూములు ఎండిపోలేదని పూర్తిగా వడ్ల కొనుగోలు చేశామని అది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పనితీరు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి చూసి ఓర్వలేని కేసీఆర్ అసత్య ప్రచారాలు చేస్తున్నాడు అని అన్నారు. గతంలో పాడి కౌశిక్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాజకీయంగా గతంలో కేసీఆర్ పై తీవ్ర పరుష పదజాలంతో మాట్లాడిన కౌశిక్ రెడ్డి ఇంటికి మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ పోవడం చాలా సిగ్గుచేటు అన్నారు .హుజు రాబాద్ నియోజకవర్గ ప్రజలు గమనిస్తున్నారని. అంతేకాకుండా సమ యం వచ్చినప్పుడు తగిన బుద్ధి చెప్తారని అన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభు త్వం ద్వారా వేల కోట్ల అక్రమ ఆస్తులు సంపాదించిన కరీంనగర్ పార్ల మెంట్ బోయినపల్లి వినోద్ కుమార్ కెసిఆర్ కుటుంబ సభ్యుడూ అని ఎద్దేవ చేశారు. కరీంనగర్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి బండి సంజయ్ గురించి ఏం మాట్లాడలేదని దీన్నిబట్టి అర్థం అవుతుంది రెండు పార్టీలు ఒకటే అని అన్నారు. కెసిఆర్ తన కూతురి అక్రమ కేసుల నుంచి తప్పించుకోవడానికి బిజెపి పార్టీ నరేంద్ర మోడీకి లొంగిపోయాడు కావున కాంగ్రెస్ పార్టీ వంద రోజులలో చెప్పిన మాట ప్రకారం కాంగ్రెస్ మేనిఫెస్టోను అమలు చేస్తున్న ఏకైక రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కావున ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిశాల రాజేందర్ రావు హస్తం గుర్తుకు అధిక ఓట్లు వేసి గెలిపించాలని కోరినారునల్ల కొండాల్ రెడ్డి తోపాటు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ జెండ పేదలకు అండ



**బిచ్కుంద మే (జనంసాక్షి)**పేదలకు అండగా నిలిచేది కాంగ్రెస్ జెండానే అని కామారెడ్డి జిల్లా పెద్ద కొడప్గల్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి అన్నారు. ఆయనసోమవారం మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి మండలంలోని అంజనీ, శివాపూర్, తలాబ్ తండా, చావ్ నీ తండాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారని, ప్రస్తుతం జరగనున్న

### ప్రచారంలో జోరు పెంచిన కాంగ్రెస్ పార్టీ

పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటువేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. మన ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు, ఎంపి అభ్యర్థి సురేష్ శెట్కార్ ల సహాకారంతో మన గ్రామాన్ని, మండలాన్ని, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ శెట్కార్ మచ్చలేని నాయకుడని ఆయన తెలిపారు. శెట్కార్ కుటుంబం తరతరాలుగా ప్రజాసేవలో ఉందని తెలిపారు. బీజేపీ అభ్యర్థి బిబిపాటిల్ అవకాశవాది అని, పదేండ్లు బిఆర్ ఎస్ పార్టీ తరపున ఎంపిగా ఉండి ప్రజలకు ఎలాంటి సేవచేయలేదని పేర్కొన్నారు. బీఆర్ఎస్ లో పుట్టి బీఆర్ఎస్ ను ముంచి బిబి పాటిల్ బిజెపిలో చేరాడని, ఈ ఎన్నికల్లో ఆయనను చిత్తుగా ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మల్లప్పపటేల్, నాగిరెడ్డి పటేల్, శ్యామప్పపటేల్, మోహన్, కల్లూరి పండరి, డాక్టర్ సంజీవ్, శ్రీనివాస్, చప్టే నాగు, రషీద్, సాయగౌడ్, నామ్ దేవ్ పటేల్, మష్ణు పటేల్, మధుసింగ్, గణపతి, కుమార్ సింగ్, బన్సి లాల్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆ ఎమ్మార్వో పై చర్యలేవి



**ఆర్మూర్, మే 6( జనం సాక్షి) :**ప్రభుత్వ అధికారిగా విధులు నిర్వహించాల్సిన ఆలూరు ఎమ్మార్వో లంచం ఇస్తేనే పని జరుగుతుందని తన కార్యాలయానికి పని నిమిత్తం వచ్చిన వారి నుండి డబ్బులు వసూళ్లకు పాల్పడే దుశ్చర్యను ఉన్నతాధికారుల స్పందన తీరు ఆశ్చర్య పరుస్తుంది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్మూర్ ఆర్డీవో ఆలూరు ఎమ్మార్వో నరేష్ షోకాజ్ నోటీసులు జారీ చేసిన విషయం విధితమే. ఆలూరు ఎమ్మార్వోకు షోకాజ్ నోటీసులు జారీ చేసి చర్యలు మాత్రం శూన్యంగా కనబడుతు న్నాయి. ప్రభుత్వ విధి నిర్వహణలో కింది స్థాయి అధికారులపై మాత్రమే చర్యలు ఉంటాయా…ఓ ఎమ్మార్వో అక్రమ వసూ ళ్లకు పాల్పడిన ఆ అధికారిపై చర్యలు మాత్రం ఉండవా అని పలువురు ప్రశ్నిస్తు న్నారు. వ్యవసాయ భూమి రిజిస్ట్రేషన్, గిఫ్ట్ డీడ్, ఎలాంటి సర్టిఫికెట్ కావాలన్నా అతని కనుసన్నలోనే జరగాలనే హుకుం జారీ చేసినట్టు వినికిడి. ఇంతటి తతంగం జరిగిన ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకపోవడంతో ఉన్నతాధి కారుల తీరును ప్రజలు విమర్శిస్తున్నారు. పనికి రేటు కట్టే ఎమ్మార్వో పై ఏమాత్రం చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

## బీజేపీ మరియు బిఆర్ఎస్ పార్టీ ల నుండి కాంగ్రెస్ లకు చేరికలు



**మల్లాపూర్ మే 06( జనంసాక్షి)** మండలం లోని మొగిలిపేట గ్రామ ంలోని భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకులు దండవేణి రాజేందర్ మరియు అప్పని రెడ్డి ,దండవేణి సోమరాజు భారతీయ జనతా పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రెబస్ సంజీవ్ మరియు ముక్కెర రాజేందర్ టీపీసీసీ డెలిగేట్ సభ్యులు కల్వకుంట్ల సుజిత్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగి ంది వారందరికీ సముచిత స్థానం కల్పిస్తామని వాళ్ల సేవలు పూర్తిస్థాయిలో పార్టీ బలోపేతానికి ఉపయోగపడే విధంగా కలిసికట్టుగా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తామని గ్రామ శాఖ కాంగ్రెస్ సభ్యులు పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమం లో మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్న రెడ్డి,ఎన్నెడ్ల రాములు,మెహబూబ్ ఖాన్, గోల్కొండ రమేష్, వరద సురేష్, బుచ్చి రెడ్డి, మసుల చిన్నయ్య, మిట్టపెల్లి మహేష్,గోల్కొండ ప్రవీణ్,నైనేనిరాజేందర్,బండపెల్లినర్సయ్య,మెకు రాజేందర్,ఎర్రంశెట్టి భుమానందం కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# అవగాహన ఉన్నోళ్లకు అవకాశం ఇస్తే అభివృద్ధి

## పెద్దపల్లి పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి ప్రొఫెసర్ నతానియల్




**మంథని, (జనంసాక్షి) :** ఈ ప్రాంతంపై అవగాహన, పట్టు ఉన్నోళ్లకు అవకాశం కల్పిస్తే అభివృద్ధి చేస్తారని పెద్దపల్లి పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి ప్రొఫెసర్ నతానియల్ అన్నారు. సోమవారం మంథని ప్రెస్‌క్లబ్‌లోఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..తాను పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం కొలనూర్ వాసినని, ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగిన తాను ఈ ప్రాంతంలో ఉపాధ్యాయుడిగా హెచ్‌ఎం, మండల విద్యాధికారిగా సేవలు అందించానని తెలిపారు. ప్రజా సేవ చేయాలని, ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలనే ఆకాంక్షతో పెద్దపల్లి పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్నట్లు ఆయన తెలిపారు. తనకు పెద్దపల్లి ఎంపీగా అవకాశం కల్పిస్తే అనేక అభివృద్ధి సేవలు అందిస్తానన్నారు. ముఖ్యంగా ఉత్తర తెలంగాణాలో లేని విమానాశ్రయం ఏర్పాటుకు కృషి చేస్తానని, అలాగే మంచిర్యాలలో హైకోర్టు బెంచ్, మెడికల్ కళాశాల, మంచిర్యాల పెద్దపల్లి జిల్లాల్లో పాలిటెక్నిక్ కళాశాలలు ఏర్పాటుకు ప్రయత్నం చేస్తానన్నారు. రెండు జిల్లాలను ఆనుకుని గోదావరినది ప్రవహిస్తోందని, ఈ క్రమంలో రెండు జిల్లాల్లోని రైతులు మూడు పంటలు తీసుకునేలా సాగునీరు అందిస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా ఈ ప్రాంతంలో అనేక సహజ వనరులు ఉన్నాయని, ప్రస్తుతం వాటిని ఇతర ప్రాంతాలకు తరలించుకుపోవడంతో ఈ ప్రాంతం అభివృద్ధిలో వెనుకబడిపోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికేతరులకు అవకాశాలు కల్పించడం మూలంగా వారు పదవులను పోస్టుల్లా బావించి వ్యక్తిగతంగా ప్రయోజనాలు పొందుతూ ఈ ప్రాంతాన్ని నిర్లక్ష్యంగా వదిలివేస్తున్నారని ఆయన వివరించారు. తాను అలా కాకుండా ఈప్రాంతంలోని ఇసుక, గ్రానైట్, బొగ్గు, నీరులాంటి సహజ వనరులను ఉపయోగించి ఇక్కడ ఇండస్ట్రీయల్ హబ్ ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తానని భరోసా ఇచ్చారు. హైదరాబాద్‌లాంటి ప్రాంతాల్లో పరిశ్రమలు ఉండటం మూలంగానే భూముల విలువలు పెరుగుతున్నాయని, ఇదే క్రమంలో ఇక్కడ ఇండస్ట్రీలు ఏర్పాటు అయితే భూముల విలువలు పెరిగే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. తనకు పెద్దపల్లి ఎంపీగా అవకాశం కల్పిస్తే ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేస్తానని, సీరియల్ నంబర్ 41 బకెట్ గుర్తుపై ఓటు వేసి తనను ఆశీర్వించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో రెడ్డి సంఘం అధ్యక్షులు కర్రె మహేందర్‌రెడ్డి, వాసాల జాన్, ఈర్ల సదానందంతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# బడుగు, బలహీన వర్గాలకు భరోసానిచ్చేది కాంగ్రెస్ పార్టీయే

## సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్



**మంథని, (జనంసాక్షి) :** బడుగు, బలహీన వర్గాలకు భరోసానిచ్చేది కాంగ్రెస్ పార్టీయేనని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శ్రీపాద ట్రస్టు చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు పెద్దపల్లి ఎంపి అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి జనగామ నర్సింగరావు ఆధ్వర్యంలో సోమవారం మంథని మండలం గోపాల్ పూర్, చిన్నఓదాల గ్రామాల్లో మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీని గెలిపించుకొని ప్రతి ఇంటా ప్రభుత్వం అందజేసే పథకాలతో ప్రతి ఒక్కరు లబ్ధి పొందాలని కోరారు. రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు తోనే మంథని ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు. పెద్దపల్లి ఎంపి అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవడంలో ప్రతి కార్యకర్త తనవంతు పాత్ర పోషించాలని కోరారు. ఉపాధి హామీ పథకాన్ని అమలు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరుగ్యారంటీల్లో భాగంగా ప్రజలకు రూ.500 లకే గ్యాస్ సిలిండర్ అందజేస్తుందని అన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గింజ కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు నూకల బాణయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కుడుదుల వెంకన్న, సింగిల్విండో డైరెక్టర్ రావికంటి సతీష్ కుమార్, ఎస్సి సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యనారాయణ, ఐఎన్టీయూసి జాతీయ ప్రధాన కార్యదర్శి పేరవేన లింగయ్య, మాజీ సర్పంచులు చంద్రు రాజమల్లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సేమంతుల ఓదెలు, దొరగొల్ల శ్రీనివాస్, మేడ రాజయ్య, నాగుల రాజయ్య, దాసరి రమ-రాములు,కొండ మహేందర్, సదువలి,ఊట్ల అనిల్, ఎడ్ల రాజయ్య, పుప్పాల అశోక్, చెన్నవేన సదానందం, పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# సబ్బండ వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



**రుద్రంగి మే 06 (జనం సాక్షి )**సబ్బండ వర్గాల అభివృద్ధి రేవంత్ ప్రభుత్వ ధ్యేయం అని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు.వారు సోమవారం ప్రచారం లో భాగంగా విలేకరుల తో మాట్లాడుతూ...కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి రాజేందర్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాల న్నారు .వేములవాడ ఎం. ఎల్. ఏ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎంపీగా రాజేందర్ రావు ను గెలిపిస్తే ఎమ్మెల్యే, ఎంపీ నిధులతో మండలాన్ని అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గట్ల మీనయ్య, డిసిసి కార్యదర్శి చేలకల తిరుపతి, మాజీ సర్పంచ్ తర్రే ప్రబలత మనోహర్, మండల ఉపాధ్యక్షుడుతర్రే మనోహర్, గ్రామ శాఖ అధ్యక్షుడు సామ మోహన్ రెడ్డి, నాయకులు గడ్డం శ్రీనివాస్, ఎర్రం గంగ నరసయ్య, గండి నారాయణ, ఇప్ప మహేష్, మాడిశెట్టి అభిలాష్, తర్రె లింగం, సూర యాదయ్య, , ధర్నా మల్లేశం, వడ్ల నారాయణ, పూధరి మహిపాల్,ఎర్రం అరవింద్, హీరోజీ,దయ్యాల శ్రీనివాస్, అక్కెనపల్లి శ్రీనివాస్, కేసిరెడ్డి నర్సిరెడ్డి, పిడుగు లచ్చిరెడ్డి, దుబ్బాక గంగాధర్, గుగ్గిల వెంకటేష్, గంధం మనోజ్, దాసరి గంగరాజం , పరంధాములు, ఎర్రం రాజలింగం, ద్యావల దిలీప్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# పాపం మీది.. నేపం మాపైన

## కే.కే.మహేందర్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్



**రాజన్న సిరిసిల్ల బ్యూరో .మే. 06. (జనంసాక్షి).** పాపం మీరు చేసి నేపం కాంగ్రెస్ పై వేస్తారా అంటూ కాంగ్రెస్ పా ర్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కే.కే. మహేందర్ రెడ్డి బిఆర్ఎస్ బిజెపి పార్టీ లపై మండిపడ్డారు. సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేకే మహే ందర్ రెడ్డి మాట్లాడుతూ సిరిసిల్ల నియోజకవర్గంలో రైతులు, నేతన్నల పరిస్థితులకు పూర్తిగా గత ప్రభుత్వాలే కారణమని ఆరోపించారు. బతుకమ్మ చీరల బకాయిల వల్ల వస్త్ర పరిశ్రమ అతలాకుతలం అయ్యిందని కారణం మాజీ మంత్రి కేటీఆర్ అని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం 50 కోట్లు విడుదల చేసిందని మిగిలిన బకాయిలు ఎన్నికల తర్వాత విడుదల చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని స్పష్టం చేశారు. 9, 11వ ప్యాకేజీలు పూర్తి చేయకుండా నిర్లక్ష్యం వహించింది కేటీఆర్ అని మల్లన్న సాగర్, కొండం పోచంపల్లి సాగర్ లకు నీటిని తరలించకపోయే పనులు పూర్తిచేసి సిరిసిల్ల ప్రాంత రైతులకు అన్యాయం చేశారని ఆరోపించారు. ఇటీవల కేటీఆర్ జిల్లాల విషయంలో రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. కెసిఆర్ మెడల వంచి సిరిసిల్ల ప్రజలు జిల్లా తెచ్చుకున్నారని ఆ పోరాటంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముందున్నామని గుర్తు చేశారు. జిల్లాలు తొలగిస్తామంటూ కేటీఆర్ కు ఎవరు చెప్పారని ప్రశ్నించారు. బిజెపి నాయకులు బండి సంజయ్ నేత కార్మికుల గురించి మోసలి కన్నీరు కారుస్తున్నారనీ ఒక్కసారి కూడా ఇటువైపు చూడనీ బండి సంజయ్ ఓట్ల రాజకీయం కోసం మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం.చేశారు. నూలుపై జీఎస్టీ విధించ డమే కాకుండా టెక్స్ టైల్ పార్క్ వరంగల్ తరలిపోతుంటే బిఆర్ఎస్ ,బిజెపి పార్టీలు చూస్తూ ఊరుకున్నాయని అన్నారు. అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీని రానున్న ఎన్నికల్లో ఆదరించాలని కోరారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, ఆకునూరి బాలరాజు, సూర దేవరాజు, వైద్య శివప్రసాద్, వెలుమల స్వరూప, గడ్డం నరసయ్య, కత్తెర దేవదాస్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# రాముని మొక్కండి.. బిజెపిని తొక్కండి

## బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారకరామారావు



**రాజన్న సిరిసిల్ల బ్యూరో,మే6. (జనం సాక్షి).** రాముడిని మొక్కండి బిజెపిని తొక్కండి అంటూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల శాసన సభ్యులు కల్వకుంట్ల తారకరామా రావు ప్రజలను ఉద్దేశించి అన్నారు. సోమ వారం పార్లమె ంట్ ఎన్నికల ప్రచా రంలో భాగంగా సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పలు కార్నర్ మీటింగ్లు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల ఉద్దేశించి మాట్లాడుతూ రాముడిని మొక్కలని మతం పేరుతో రాజకీయాలు చేస్తున్న బిజెపి తొక్కలని అన్నారు. పలుకు రాజకీయ అంశాలను ప్రస్తావించారు. బోయినపల్లి వినోద్ కుమార్ ను గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో పలురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# టోనీ కాంగ్రెస్ పార్టీ తంగళ్ళపల్లి మండల అధ్యక్షులు



**రాజన్న సిరిసిల్ల బ్యూరో.మే 6.(జనంసాక్షి)..** రాజకీయంగా పబ్బం గడుపుకోవడానికి సిరిసిల్ల జిల్లా మారుస్తారంటూ ప్రచారం చేయడం తగదని కాంగ్రెస్ పార్టీ తంగళ్ళపల్లి మండల అధ్యక్షుడు టోనీ అన్నారు. సోమవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిరిసిల్ల జిల్లా సాధన ఉద్యమంలో లేని కొందరు నాయకులు జిల్లా పోతుందంటూ మాట్లాడడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సిరిసిల్ల జిల్లా ఉద్యమానికి పూర్తిస్థాయిలో మద్దతు పలికిన సీఎం రేవంత్ రెడ్డి జిల్లాను ఎలా ఎత్తేస్తారని అన్నారు. ప్రజల్లో పలుచబడ్డ బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం మానుకోవాలని అన్నారు. సమావేశంలో నాయకులు బైరినేని రాము, కంసాల మల్లేశం, పోకల సాయికుమార్, సోమిశెట్టి దశరథం, లింగంపల్లి మధుకర్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి రాజేందర్ కుటుంబ సభ్యుల ప్రచారం



**ఎల్లారెడ్డిపేట, మే 06, (జనం సాక్షి):** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ కుటుంబ సభ్యులు సోమవారం ప్రచారం నిర్వహించారు. పార్లమెంట్ అభ్యర్థి రాజేందర్ సోదరి వెలి చాల రోహిణి ఎల్లారెడ్డిపేట మాజీ ఉపసర్పంచ్ ఒగ్గు రజిత యాదవ్‌కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాజేందర్, వదిన ప్రతిభ, , మేనకోడలు, కాంగ్రెస్ మండల మహిళ అధ్యక్షులురాలు బుర్క జ్యోతి మండల కేంద్రంలో ఇంటింటికి తిరుగుతూ రాజేందర్ గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జీ కేకే మహేందర్‌రెడ్డి కూడా ప్రచారంలో పాల్గొని ఓట్ల కోసం ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి రాజేందర్‌రావు విజయం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న ఆరు గ్యారెంటీల పట్ల ప్రజలు పూర్తి నమ్మకంతో ఉన్నారని రుణమాఫీ కూడా జరుగుతుందని రైతులకు హామి ఇవ్వడం జరిగింది. రైతు బంధు కూడా ఎన్నికలలోపే రైతులకు వస్తుందని అన్నారు. మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం నుండి హైస్కూల్ నుండి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, జిల్లా కార్యదర్శి వంగ గిరిధర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ నేవూరి వెంకట్‌రెడ్డి, నాయకులు పందిర్ల లింగంగౌడ్, గంట బుచ్చగౌడ్, చెన్ని బాబు, నంది కిషన్, బండారి బాల్‌రెడ్డిలు పాల్గొన్నారు.

# ప్రజల మనిషి వినోద్ కుమార్‌ని గెలిపించండి

## జడ్పిటిసి చీటి లక్ష్మణ్‌రావు



**ఎల్లారెడ్డిపేట, మే 06, (జనంసాక్షి):** ఎల్లారెడ్డిపేట మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో సోమవారం జడ్పిటిసి చీటి లక్ష్మణ్‌రావు స్థానిక నాయకులతో కలిసి బిఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్ ప్రజల మనిషి అని కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి, కాంగ్రెస్ పార్టీలను బొందపెట్టాలని అన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు దొంగ హామీలు ఇస్తూ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. బిజెపి, కాంగ్రెస్ మోసాలను ప్రజలకు వివరించారు. ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేందుకు రాజన్నసిరిసిల్ల జిల్లాను ఏర్పాటు చేస్తే కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి జిల్లాను తొలగిస్తాను అనడం విడ్డూరంగా ఉందన్నారు. జిల్లాలో సుపరిపాలన జరగాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన దొంగ ఆరు గ్యారంటీలను అమలు చేయకపోగా వాటిని ఎండగడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు. వెంకటాపూర్ గ్రామంలో ఇంటింటా తిరిగి ప్రచారం నిర్వహించిన అనంతరం ఉపాధి హామి కూలీల వద్దకు వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వరుస కృష్ణహరి, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ అందె సుభాష్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పులి రమేష్‌గౌడ్, మాజీ సర్పంచ్ నర్సయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు



**ఎల్లారెడ్డిపేట, మే 06, (జనంసాక్షి):** ఎల్లారెడ్డిపేట మండలంలోని గుండారం, అక్కపల్లి గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ, బిఎస్పి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు సోమవారం సిరిసిల్ల శాసన సభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కేకే మహేందర్‌రెడ్డి సమక్షంలో చేరారు. అక్కపల్లి గ్రామశాఖ కాంగ్రెస్ పార్టీ భూంరెడ్డి ఆధ్వర్యంలో 20 మంది కాంగ్రెస్ పార్టీలో చేరగా<sup></sup> కేకే మహేందర్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. అదేవిధంగా గుండారం గ్రామశాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బానోత్ రాజు నాయక్, జజ్జరి నర్సయ్యల ఆధ్వర్యంలో కొంతమంది కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కేకే మహేందర్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, మాలోత్ రామచందర్‌నాయక్, మందాటి దేవేందర్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్‌రెడ్డి, మల్లయ్య యాదవ్‌లు పాల్గొన్నారు.


## తిమ్మాపూర్ గ్రామంలో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం



ఎల్లారెడ్డిపేట, మే 06, (జనంసాక్షి): ఎల్లారెడ్డిపేట మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో సోమవారం వ్యవసాయ పొలం దగ్గర అగ్గి మంటలు పెద్ద ఎత్తున సంభవించి గడ్డివాములు, గుడిసే, పైపులు, స్టాటర్ దగ్ధమై రైతు భీమరి నర్సయ్యకు భారీ నష్టం సంభవించింది. మూడు రోజుల క్రితం వ్యవసాయ పొలం వద్ద అగ్ని ప్రమాదం సంభవించి రైతులు పట్వారి బాలయ్య, రమేష్, కుర్మ శంకర్, అల్లె నర్సయ్య, కోలకాని దేవయ్యలకు చెందిన మోటర్లు, పైపులు, గడ్డివాములు, గుడిసేలు, మోటర్ స్టాటర్లు దగ్ధమాయ్యాయి. అగ్ని ప్రమాదంలో రైతులు లక్షల రూపాయల్లో నష్టపోయారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ అందె సుభాష్, అల్లె శంకర్, శ్రీనివాస్, గుండ్ల రాజులు కోరారు.

## గడ్డం వంశీకృష్ణ గెలిస్తే యువతకు ఉపాధి

**మంథని, (జనంసాక్షి) :** మన ప్రాంతంలో పరిశ్రమలు నెలకొల్పి యువతకు ఉద్యోగ కల్పనలో గడ్డం వంశీకృష్ణ ముందుంటాడని వీరికి అన్ని వర్గాల ప్రజలు సహకరించి పెద్దపల్లి ఎంపీగా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మంథని డివిజన్ బీసీ సెల్ అధ్యక్షులు గోతికార్ కిషన్ జి ఒక ప్రకటనలో కోరారు. రానున్న 10 సంవత్సరాలు మన రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం ఉంటుందని, దేశంలో ఇండియా కూటమి అత్యధిక స్థానాలు కైవసం చేసుకోవడమే కాక రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమని ఆయన వ్యక్తం చేశారు.



## కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల కో ఇన్చార్జి చక్రధర్ రెడ్డిని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ముస్తాబాద్ మే 6 ( జనం సాక్షి)** ముస్తాబాద్ మండల కేంద్ర ం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాల య ంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎన్నికల కో ఇన్చార్జి కనమేని చక్రధర్ రెడ్డి ని సన్మానించారు, ఈ సందర్భంగా జెడ్పిటిసి మాట్లాడుతూ చక్రధ్రెడ్డికి కాంగ్రెస్ పార్టీలో గతంలో పనిచేయడం జరిగింది, సింగిల్ విండో చైర్మన్ గా రైతులకు ఎంతో సేవ చేయడం జరిగింది, బ్యాంకు ను కూడా డెవలప్ చేయడం జరిగింది, ఏ బాధ్యతలు అప్పజెప్పిన ప్రతి ఒక్కన్ని కలుపుకొని ముందుకు పోయే నాయకుడు , కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థి వెలిచాల రాజేంద్రరావును గెలిపించి ఢిల్లీకి పంపే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని అన్నారు, మనందరం కలిసికట్టుగా అన్ని గ్రామాలలో ప్రచారం చేసి ఇందిరమ్మ రాజ్యం గురించి ప్రతి ఇంటింటికి ప్రచారం నిర్వహించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మెరుగు యాదగిరి గౌడ్, మాజీ ఏఎంసి చైర్మన్ చిట్లేని అంజన్ రావు, కొండం రాజ్ రెడ్డి, ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు, మండల కో ఆప్షన్ సభ్యులు సాదుల్ పప్పా, దీటి నర్సింలు, మిరియాల శ్రీనివాస్ ,దుబ్బాక రాజు, కనమేని శ్రీనివాస్ రెడ్డి, మిరుదొడ్డి భాను, శేఖర్, కాంగ్రెస్ కార్యకర్తలు యువజన నాయకులు వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు

# చిన్ననాటి తోటి క్లాస్ మెంట్ల ఔదార్యం



**వీణవంక మే 6 (జనం సాక్షి)** వీణవంక మండల కేంద్రానికి చెందిన రాంపల్లి సాయికుమార్ చిన్ననాటి నుండి తమతో కలిసి చదువుకున్న చిన్ననాటి తోటి క్లాస్ మెంట్ అనారోగ్యానికి గురై ఇటీవల మృతి చెందగా అతని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి ఔదార్యాన్ని చాటుకున్నారు. వివరాలకు వెళ్తే వీణవంక మండల కేంద్రానికి చెందిన రాంపల్లి సాయికుమార్ స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1996-97 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్నాడు. నిరుపేద కుటుంబానికి చెందిన రాంపల్లి సాయి కుమార్ కు భార్య. ఇద్దరు కూతుర్లు ఉన్నారు. సాయికుమార్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబానికి తోటి క్లాస్ మెంట్లు అండగా నిలవాలని ఉద్దేశంతో చిన్ననాటి తోటి క్లాస్ మెంట్లు అందరూ కలిసి రూ. 51,500 యభై ఒక వెయ్యి ఐదు వందల రూపాయలు తోటి క్లాస్ మెంట్లు సోమవారం వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం సాయికుమార్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో తోటి క్లాస్ మెంట్లు తిరుమల దేవి. దాసరపు రాధాకృష్ణ. రాపర్తి సంపత్ పూలాల శంకర్. డా. తిరుపతి. ఎండి అక్బర్ తోపాటు. తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమంలో అన్నదానం

**కమాన్ పూర్, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం రానాపూర్ గ్రామానికి చెందిన బయ్యపు మౌనిక దేవేందర్ రెడ్డి పెళ్లి రోజు సందర్భంగా అమ్మ పరివార్ ఆశ్రమంలో అనాద పిల్లలకు వృద్ధులకు వికలాంగులకు అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బయ్యపు మౌనిక దేవేందర్ రెడ్డి దంపతులతో పాటు పెండ్లి సదానందం, ప్రవీణ్, బయ్యపు దామోదర రెడ్డి, కోడూరి మల్లేష్, మేకల గోవర్ధన్, వెంకటస్వామి, నల్లాల అనిల్, ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం ప్రచారంలో దూసుకుపోతున్న తిరుపతి గౌడ్

### బిపేదలకు అండ కాంగ్రెస్ జెండా
### బిపార్లమెంట్ ఎన్నికల్లో హస్తం గుర్తును ఆదరించండి
### బిమాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి గౌడ్



**శంకరపట్నం,మే06(జనం సాక్షి):** పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ జెండ, అస్తం గుర్తు ఎల్లకాలం ఉంటుందని పార్లమెంట్ ఎన్నికల్లో ఆదరించి గెలిపించాలని, కాచాపూర్ గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్ ఓటర్లను కోరారు. సోమవారం కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలంలోని కాచాపూర్ గ్రామంలో ఇంటింటా పార్లమెంట్ ఎన్నికల ప్రచార నిర్వహించి కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు హస్తం గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా తిరుపతి గౌడ్ మాట్లాడుతూ నాలుగు నెలల క్రితం తెలంగాణ ప్రజలు ఆదరించి కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే , కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేసి ప్రజల ముందు వెళ్తుందని పార్లమెంట్ ఎన్నికల్లో, కాంగ్రెస్ పార్టీ నమ్మకంతో పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేంద్రరావును భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రజలు సిద్ధమైనారని, అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇల్లు, ఉచిత విద్యుత్ ,ఆగస్టులో రుణమాఫీ చేయడం జరుగుతుందని, బిజెపి 10 సంవత్సరాల పాలనలో పేద బడుగు బలహీన వర్గాలను విస్మరించి కార్పోరేట్ శక్తులైన ఆదాని అంబానీలకు పెద్ద పీఠం వేసి కోట్లాది రూపాయలను కట్టబెట్టిందని ఆరోపించారు.హిందూ మతాన్ని రెచ్చగొట్టి ఓట్లు దండుకోవాలని చూస్తున్నారే తప్ప ప్రజల సమస్యలు ఏనాడు పట్టించుకోలేదని, కార్పొరేటర్ల అడుగులకు మడుగులు ఒత్తుతూ కార్పొరేటర్ల సేవలోనే మోడీ తరిస్తున్నాడని, ఎద్దేవా చేశారు. పేద బడుగు బలహీన వర్గాల ప్రజల బాగోగులు పట్టించుకున్న పాపాన పోలేదని, పార్లమెంట్ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీ సాధించి, రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలని, దేశ దేశ ప్రజలు ఎదురుచూస్తున్నారని, ఎదురు చూస్తున్నారని పార్లమెంటు ఎన్నికల్లో దేశవ్యాప్తంగా హస్తము గుర్తును దేశ ప్రజలు ఆదరిస్తున్నారని తిరుపతి గౌడ్ వెల్లడించారు కరీంనగర్ పార్లమెంటు సభ్యునిగా వెలిచాల రాజేందర్ రావు ను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర శ్రీధర్ గౌడ్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు నాంపల్లి తిరుపతి, మాజీ ఉప సర్పంచ్ కనుకుట్ల శంకర్, లింగంపల్లి మల్లారెడ్డి మాతంగి మల్లయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

## రక్ష స్వచ్ఛంద సభ్యులకు సన్మానం




**ఆర్మూర్, మే 6 ( జనం సాక్షి):** ఆర్మూర్ పట్టణానికి చెందిన రక్ష స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది ఖాందేశ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం రక్ష స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు వివిధ రంగాలలో ఉత్తమ ప్రతిభను కనబరిచి సామాజిక అంశాలలో సేవలందిస్తున్న సందర్భంగా వారిని శాలువలతో సత్కరించి వారి సేవలను కొనియాడారు సత్కరించిన వారిలో విద్యా ప్రవీణ్ పవార్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులుగా ఇటీవల నియమించబడినారు. పట్వారి విద్యా గోపికృష్ణ, పట్వారి తులసి ఇద్దరు అపూర్వ సోదరులు రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ సంస్థకు ఒకరు అధ్యక్షులుగా మరొకరు ప్రధాన కార్యదర్శిగా ఉంటూ విశిష్ట సేవలు అందిస్తున్నారు. మీర శ్రావణ్ ఆర్మూర్ మీ సేవ అసోసియేషన్ మండల అధ్యక్షులుగా నూతనంగా ఎన్నుకోబడిన సందర్భంగా ఈ నలుగురి సేవల్ని అభినందిస్తూ వీరి సేవలు ఇలాగే కొనసాగించాలని శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో రక్ష స్వచ్ఛంద సేవా సంస్థ కోశాధికారి గోనె శ్రీధర్, ఉపాధ్యక్షులు జింధం నరహరి, యస్ జీ శ్రీకాంత్, కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ బేతు గంగాధర్, ఖాందేష్ సత్యం కార్యదర్శులు మక్కల సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## సహస్ర లింగాల దేవాలయంలో మాస శివరాత్రి సందర్భంగా మహా శివునికి హారతి




**జగిత్యాల బ్యూరో , మే 6 ,(జనం సాక్షి)** జగిత్యాల రూరల్ పొలాస గ్రామంలో సహస్ర లింగాల దేవాలయంలో మాస శివరాత్రి ప్రత్యేక వేడుకలుఈ సందర్భంగా సోమవారం శాస సహస్ర లింగాల దేవాలయంలో మహా శివునికి ఇష్టమైన రోజు అయిన "మాస శివరాత్రి" సందర్భంగా మహా శివునికి /అభిషేకాలు నిర్వహించి అన్న పూజ, సహస్ర కర్పూర బిల్లలతో వెలిగించి స్వామివారికి మంగళహారతులు సమర్పించారు. పూజా క్రతులను ఆలయ అర్చకులు వేదమంత్రోత్సవాల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు.విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి దర్శించుకుని స్వామివారి కృపకు పాత్రులు అయ్యారు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు నలమాసు గంగాధర్ సభ్యులు భక్తులు మహిళలు పాల్గొన్నారు.

## కల్వకుంట్ల సుజితరావు కి సన్మానం



**ఇబ్రహీంపట్నం , మే 6,(జనం సాక్షి)** పార్లమెంట్ ఎలక్షన్ భాగంగా జగిత్యాల్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిగా నియమితులైన కాంగ్రెస్ నాయకులు పిసిసి డెలిగేట్ సభ్యులు కల్వకుంట్ల సుజాత రావు ని ఆయన నివాసంలో కాంగ్రెస్ నాయకులు బెల్లాల రమేష్, రెబ్బాస్ మల్లేష్ శుభాకాంక్షలు తెలిపి , సాలువాతో గా సన్మానించారు. ఈ సందర్భంగా సుజిత్ రావు మాట్లాడుతూ పార్లమెంట్ ఎలక్షన్ లో కష్టపడి పనిచేసి కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి గెలుపునకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేములవాడ రాజరాజేశ్వర ఆలయ మాజీ డైరెక్టర్ కూన గోవర్ధన్ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటగిరి పాల్గొన్నారు.

## ఎంపీ ఎన్నికల ప్రచారంలో అక్కరాజు శ్రీనివాస్



**ముస్తాబాద్ మే 6 ( జనం సాక్షి)**ముస్తాబాద్ మండలం గన్నేవానిపల్లె గ్రామంలో పోతుగల్ వ్యవసాయ మార్కెట్ లో ప్రచారంలో బోయినపల్లి వినోద్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరిన మాజీ ఏఎంసీ చైర్మన్ అక్కరాజు శ్రీనివాస్ ,గ్రామ శాఖ అధ్యక్షుడు గుంటుకు శ్రీకాంత్ , పోతుగల్ సింగిల్ విండో డైరెక్టర్ గన్నే నరసింహులు, సుమన్ , ఆనంద్, రెస్ రఘు,రెస్ కిషన్,మెండయ్య, యూత్ దేవేందర్ ,పోతుగల్ గ్రామ శాఖ అధ్యక్షుడు రేపక బాల్ నర్స్ , వెంకట రావు ,మాజీ ఎంపీటీసీ పారిపెల్లి శ్రీనివాస్ పోతుగాల్ గన్నేవాని పల్లే బిఆర్ఎస్ పార్టీ నాయకులు కుటుంబ సభ్యులు ప్రచారంలో పాల్గొన్నారు,మన బోయినపల్లి వినోద్ కుమార్ గారు అందరి వాడు.. మనందరికీ సుపరిచితుడు కాబట్టి మీ ఓటు కారు గుర్తుకు వేసి వినోద్ కుమార్ గారిని గెలిపించాలని ఓటర్లను కోరిన మాజీ ఏం సి చైర్మన్ అక్కరాజు శ్రీనివాస్ , గన్నవాని పల్లె పోతుగల్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యేను సన్మానించిన కోటపాటి



**ఆర్మూర్, మే 6 ( జనం సాక్షి):** ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డిని వంశీ గ్యాస్ ఏజెన్సీ కార్యాలయం లో గల్ఫ్ కార్మిక వ్యవస్థాపక అధ్యక్షులు కోటపాటి నరసింహానాయుడు ఆధ్వ ర్యంలో సోమవారం శాలువ పూల మాలలతో ఘనంగా సన్మానించారు.కోటపాటి గల్ఫ్ కార్మికుల కొరకు చేసిన సేవలు. పసుపు బోర్డు ఉద్యమాలు. రాజకీయ శేష జీవితాలు అడిగి తెలుసుకొని అభినందించారు.బీజేపీ ఎంపీ అభ్యర్థి ప్రచారం, గెలుపు కొరకు పూర్తి సహాయ సాకారం అవసరమని అన్నారు.రాబోయే రోజుల్లో మీ లాంటి వారికి ఎమ్మెల్సీ పదవి కొరకు రాష్ట్ర నాయకులకు తెలిపి నాపూర్తి మద్దతూ అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఐడియా సాగర్, న్యాయవాది బాలయ్య,అంజాగౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట ప్రకారం పసుపు బోర్డు తీసుకొచ్చా

### కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు పచ్చి మోసగాళ్లు
### నిజామాబాద్ ఎంపీ అరవింద్ ధర్మపురి



**ఎడపల్లి, మే 6 ( జనంసాక్షి ) :** ఇచ్చిన మాట ప్రకారం పసుపు బోర్డు తెచ్చానని... చక్కెర ఫ్యాక్టరీల విష యంలో ముఖ్యమంత్రి. రేవంత్ రెడ్డి ఎన్ని డబ్బులు అవసర మవుతాయని చెప్తే ఆ నిధులను కూడా తీసుకొచ్చి ఫ్యాక్టరీలను ప్రారంభిస్తానని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి స్పష్టం చేశారు. సోమవారం రాత్రి ఎడపల్లి నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో ఎంపీ మాట్లాడుతూ, మహిళలను, రైతులను, వృద్ధులను మోసగించిన సర్కార్ కూలిపోవడం ఖాయమన్నారు. ప్రజలను మోసగించి గద్దెనెక్కిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇద్దరు పచ్చి మోసగాళ్లు అని ఎంపీ అరవింద్ ధర్మపురి ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కోల ఇంద్రకరణ్, అసెంబ్లీ కన్వీనర్ కురెళ్ళ శ్రీధర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.